సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

శనివారం, జూలై 13, 2024

డిజిటల్






# రాహుల్.. దమ్ముంటే ఓయూలో తిరగగలవా?

తెలంగాణ ప్రభ (హైదరాబాద్): రాహుల్.. దమ్ముంటే ఓయూలో తిరగగలవా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. శంషాబాద్‌లో జరిగిన రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో బండి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నిరుద్యోగం అంటువ్యాధిలా విస్తరిస్తున్నదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. అశోక్ నగర్‌లో రాహుల్ గాంధీ వచ్చి అడ్డగోలు హామీలు ఇచ్చారన్నారు. ఆ హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని నిరుద్యోగులు, విద్యార్థులు ధర్నా చేస్తుంటే ప్రభుత్వం మాత్రం వారి సమస్యలను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీలో మళ్లీ ఉద్యమం మొదలైందన్నారు. ప్రభుత్వం వెంటనే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోనే దేశానికి 'మోడీ' యే గ్యారంటీ అని నిరూపించారన్నారు. 8 ఎంపీ స్థానాలు గెలిపించిన తెలంగాణ ప్రజలకు తనకు అవకాశం ఇచ్చారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు బీజేపీయే ప్రత్యామ్నాయం అని జనం తేల్చేశారని వివరించారు. దీనికి పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. కార్యకర్తల కష్టార్జితంతోనే బీజేపీ గెలిచిందని ఆయన అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. మూడో సారి మోడీ ప్రభుత్వానికి అవకాశమిచ్చిన తెలంగాణ ప్రజలకు సంజయ్ ధన్యవాదాలు తెలిపారు.




# సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణకు ఘన సన్మానం

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : సిరిసిల్ల పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా విధుల్లో చేరిన పట్టణ సీఐ కృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చేపూరి బుచ్చయ్య మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు సహాయంగా ఉండాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా సీఐ కృష్ణను కలిసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనపాల శంకరయ్య, దొంత దేవదాస్, మిట్టపల్లి రాములు, నక్క మనోహర్, పోస్టుమాస్టర్ లక్ష్మీనారాయణ, ఇరుకుల్ల భాస్కర్, కిషన్ ముత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం

తెలంగాణ ప్రభ

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి

'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'

ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్: 99854 44342




## జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగుల ప్రధాన సమస్యలపై విద్యార్థులు చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని కవర్ చేయడానికి వెళ్లిన ఓ చానల్ పాత్రికేయుడు శ్రీచరణ్ పై సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ చట్టవిరుద్ధంగా చేసిన దాడిని కోరుట్ల మన ప్రెస్‌క్లబ్ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని మన ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు అరికట్టాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై సంబంధిత మంత్రులు, అధికారులపై ఉందని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు. సమాజానికి నాలుగు స్తంభాలుగా వ్యవహరించి పాత్రికేయ వృత్తిని ఎవరైనా గౌరవించవలసిందేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హక్కులను కాపాడే బాధ్యత కలిగిన నాయకులు, పోలీసులు ఇలా వ్యవహరించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్న పాత్రికేయులపై ఇలాంటి దాడులకు పాల్పడడం పిరికి పంద చర్య అవుతుందని పేర్కొన్నారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం సమీపంలో మహిళా జర్నలిస్టుపై, గాంధీ ఆసుపత్రిలో కవరేజ్ కి వెళ్ళిన వీడియో జర్నలిస్టుపై అకారణంగా జర్నలిస్టులపై దాడికి పాల్పడిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ పై, ఇతర జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిపై చట్టారీత్యా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మన ప్రెస్ క్లబ్ పాత్రికేయులు కత్తిరాజ్ శంకర్, వనతడుపుల నాగరాజు, దయా మదన్, మంచికట్ల విజయ్, చింతాజీ రాధాకృష్ణ, కోదూరి ప్రేమ్ కుమార్, చిట్యాల గంగాధర్, జాగిలం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ చింతల్‌నగర్ కమిటీ ఎన్నిక

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చింతల్ నగర్ కమిటీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ నాగేష్ సమక్షంలో శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కన్వీనర్ నాగేష్ మాట్లాడుతూ నేషన్ ఫస్ట్ సెల్ఫ్ నెక్స్ట్ అనే భావనతో ముందుకు నడుస్తుందని విద్యార్థుల పక్షాన ఎన్ని ఉద్యమాలు చేస్తూ విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడుతూ ముందుకు పోతున్నామన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థి సమస్యలపై పోరాడుతూ అందరికీ న్యాయం జరిగేలా చేయడమే తమ లక్ష్యమని అన్నారు. అనంతరం చింతల్ నగర అధ్యక్షులుగా మనోహర్, కార్యదర్శిగా జగదీష్ ను, ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని డీలర్లపై చర్యలు తప్పవు

**కోరుట్ల పట్టణంలో ఎరువుల డీలర్ దుకాణాలలో తనిఖీలు చేసిన కలెక్టర్ సత్యప్రసాద్**



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల పట్టణంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి వాణి ఎరువుల డీలర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కలెక్టర్ సత్యప్రసాద్ రైతులకు తప్పని సరిగా వారు కొన్న ఎరువులకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన రసీదు ఇవ్వాలని తెలిపారు, ఎరువులకు సంబంధించిన లైసెన్స్ అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆయన చెప్పారు. షాప్‌లో, గోదాములో తనిఖీ నిర్వహించి అక్కడ ఉన్న ఎరువుల నిల్వ స్టాక్ బోర్డులో ఉండాలని తెలిపారు. ఎరువులకు సంబంధించిన ఓ ఫాం, స్టాక్ రిజిస్టరు, లైసెన్స్ అన్ని విధిగా పాటించాలని ఆయన తెలిపారు. ఎరువుల విక్రయాలు పూర్తి ఆన్లైన్ విధానంలోనే ఈ– పాస్ మిషన్ ద్వారా మాత్రమే నిర్వహించాలని తెలిపారు. – ఈ పాస్ లోని నిలువ గోదాములోని నిలువ ఎరువులతో సరిచూసి ఆన్లైన్ విధానంలోనే విక్రయాలు జరపాలని తెలిపారు. పైన తెలిపిన ఏ ఒక్కటి సరిగ్గా లేకపోయినా డీలర్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారికి సూచించారు. మండలంలోని అశోక ఆగ్రో ఏజెన్సీ లో జరిగిన తనిఖీ లో కలెక్టర్ సత్య ప్రసాద్ తో జిల్లా వ్యవసాయ అధికారి వాణి, మండల వ్యవసాయ అధికారి నాగమణి పాల్గొన్నారు.

**పాఠశాలలో పనులను త్వరగా పూర్తి చేయాలి**

అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా మంజూరైన నిధులతో పాఠశాలలోని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా కోరుట్ల ఉర్దూ మీడియం పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు, విద్యుత్, త్రాగునీరు, పెద్ద, చిన్న మరమ్మతుల పనులను పెండింగ్ లో ఉన్నట్లయితే త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మండల విద్యాధికారి గంగుల నరేశం, ఎమ్మార్వో, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**ఎరువుల డీలర్ దుకాణాల్లో తనిఖీలు**

మెటుపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ తనిఖీలు చేపట్టారు. రైతులకు తప్పని సరిగా వారు కొన్న ఎరువులకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన రసీదు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి వాణి, మండల వ్యవసాయ అధికారి నాగమణి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయం తనిఖీ**

ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల ఆఫీస్‌లో ఎక్కువగా వచ్చే ధరఖాస్తులు జీరో కరెంట్ బిల్‌కి సంబంధించినవి కావడంతో ధరఖాస్తులను ఇంకా ఎందుకు అప్ డేట్ చేయడం లేదని, ఆన్‌లైన్‌లో చెక్‌చేసి వెంటనే అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులు కానీ, కార్యాలయ పనులను కానీ పెండింగ్ లేకుండా వెంట వెంటనే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ రఘువరన్, ఆర్డీవో శ్రీనివాస్, మండల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## త్రిశక్తి మాత ఆలయంలో ఆషాఢ మాసం బోనాలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో అంగరంగ వైభవంగా ఆషాడ మాసం బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో డప్పు చప్పులతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు అందరిని చల్లంగా చూడాలని, వరాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నారు. కార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షుడు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్ సభ్యులు కటుకం గంగారాం, సంకు అశోక్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, విజయ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కోటగిరి లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి లైన్స్ క్లబ్ 2024 – 25 సంవత్సరానికి బోధన్ లయన్స్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోటగిరి లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా వై. జానకి రావు, కార్యదర్శిగా పత్తి లక్ష్మణ్, కోశాధికారిగా ఎన్. సాయి శ్రీనివాస్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జానకీరావు మాట్లాడుతూ... కోటగిరి లైన్స్ క్లబ్ అభివృద్ధికి సమాజ సేవకు ఎల్లవేళలా ముందు ఉంటానని పేర్కొన్నారు. వారిని మాజీ డిస్టిక్ 320 గవర్నర్ బసవేశ్వర రావు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు గోగినేని హనుమంత రావు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమావేశం హాల్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఆయా డివిజన్లలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి నూతన పనులకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,కమిషనర్ రామకృష్ణారావు, ఎమ్మార్వో పూల్ సింగ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**నైపుణ్యతను పెంపొందించుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు**

బహదూర్‌పల్లిలోని కేఎం పాండు గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కాలేజ్ నందు నిర్వహించిన అప్రెంటి స్ మేళాకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అప్రెంటిస్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి పోటీ సమాజంలో వృత్తి విద్యా కోర్సులకు ఎంతో ఆదరణ ఉందన్నారు. విద్యార్థులు చదువులో ఇతరులతో పోటీపడుతూ నైపుణ్యతను పెంపొందించుకున్నప్పుడే బంగారు భవిష్యత్తు లభిస్తుందన్నారు. కుత్బుల్లాపూర్ లో ఇప్పటికే జూనియర్ కళాశాల, ఒకేషనల్ కళాశాలను ఏర్పాటు చేశామని రానున్న రోజుల్లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే స్థలాన్ని పరిశీలించామన్నారు. అతి త్వరలోనే డిగ్రీ కళాశాల పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్జెడి జయప్రద భాయి, సివ్ జ్యోత్స్న రాణి, ప్రిన్సిపల్స్ మైమూన్, తిరుపతయ్య, స్కిల్ డెవలప్మెంట్ రీజినల్ డైరెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## నిత్యవసర వస్తువులన్నీ ప్రభుత్వమే అందించాలి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏ. విట్టల్ గౌడ్ ఆధ్వర్యంలో మండల విద్యాభివృద్ధి అధికారికి మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు అందజేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విట్టల్ గౌడ్ మాట్లాడుతూ... గత ఐదు నెలల నుండి బిల్లు రాక మధ్యాన్న భోజన కార్మికులు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. వారు అప్పులు తెచ్చి ఇబ్బందికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోడిగుడ్లు రాగి జావా పెట్టుమనడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వం తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి మేము డిమాండ్ చేస్తున్నాం కోడిగుడ్లు నిత్యవసర వస్తువులు గ్యాస్ ప్రభుత్వమే అందజేయాలన్నారు. గత సంవత్సరం ప్రభుత్వమిచ్చిన మాట ప్రకారం పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి కార్మికులగా గుర్తించాలని అన్నారు. ప్రభుత్వం బిల్లులు ఇవ్వని ఎడల గ్యాస్ నిత్యవసర వస్తువులు కోడిగుడ్లు అందజేయని యెడల రాబోయే కాలంలో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మండల అధ్యక్షురాలు రమణమ్మ ,ఉషారాణి ,వీరేశం, ఆలీ, భూమయ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు నోట్స్ పంపిణీ

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మైసమ్మ నగర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పే బ్యాక్ అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కుమార్, వీరయ్య, ప్రసాద్, శ్యామ్, దాసు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, మిట్టల్ ముదిరాజ్, సీహెచ్ దాసు, నరసింహారెడ్డి, హనుమంతు, బ్రహ్మానందం చారి, యాదగిరి, సత్తిరెడ్డి, సంతోష్ కుమార్, మనోహర్, అప్పిరెడ్డి, ఆదిలక్ష్మి, సంధ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గోపు సాయిలు జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లా డుతూ.. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వం వర్ధిల్లాలని అని నినాదాలు చేశారు. మేడి పాపన్న ఎమ్మార్పీస్ నాయకులకు ఏకతాటిపై తెచ్చి సమాజంలో జరిగే విధి విధానాలను గుర్తుండే విధంగా, నాయకత్వ లక్షణాలను తెలిసే విధంగా ఎమ్మార్పీఎస్ లకు దిశ నిర్దేశం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు విద్యాసాగర్



జిల్లా నాయకులు దేగం సాయిలు నాగేశం ఉమ్మడి మండలాల ఇన్‌చార్జి బోర్ర సాయిలు మండల ఉపాధ్యక్షులు కన్నం శ్రీనివాస్, సభ్యులు దినేష్ సాయిలు పోశెట్టి అబ్బయ్య నవీన్ భూమయ్య లాలయ్య పోశెట్టి రవి లక్ష్మీ మక్కవ్వ ఇరవ్వ బాలవ్వ గంగమని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఎమ్మెల్యే సునీతారెడ్డి మద్దతు

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ మున్సిపల్ కేంద్రమైన అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్ష చేస్తూ రైతులకు శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లేనిపోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కెనాల్ నిర్మాణంలో భాగంగా రైతులను సేకరిస్తున్న భూములకు ప్రభుత్వం సరియైన నష్టపరిహారం ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. భూముల విలువ పెంచి తగిన నష్టపరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకోలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ రామగౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## చికిత్స కోసం ఆర్థిక సాయం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల పరిధిలోని కల్లూరు గ్రామానికి చెందిన ఏడిగా సాయిలు అనారోగ్యంతో హైదరాబాద్ మల్లారెడ్డి ఆస్పత్రి నందు చికిత్స నిమిత్తం కొరకు వెళ్లడం జరిగింది. వారి పరిస్థితిని గమనించి మండల కేంద్రంలో, గ్రామాలల్లో దాతలు స్పందించి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా రూ.64వేలు విరాళాలను సేకరించడం జరిగిందని డాక్టర్ సీతలే రమేష్ పాత్రికేయుతో తెలిపారు.

## స్వశక్తితో యువత ఉపాధి మార్గాలు అన్వేషించాలి

### మండల కోప్షన్ మాజీ మెంబర్ డాక్టర్ హకీమ్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** మండల కేంద్రంలోని ఫర్ఫెక్ట్ మొబైల్ షాప్, టైలర్ షాప్ ను మాజీ మండల కోప్షన్. మెంబర్ డాక్టర్ హకీమ్ ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ ..... మండలంలోని పలు గ్రామాలలో చేస్తున్న సేవలకు, నిరుపేదలకు ఆర్థిక సహాయం అందజేస్తూ నిత్యం ప్రజా సేవలో ఉండడంతో ఎంతో గుర్తింపు తెచ్చుకున్న సామాజిక నాయకులు సేవలో ముందు ఉండడం పట్ల కొందరు యువకులు ముందుకు వచ్చి వ్యాపారాలు నిమిత్తం పలు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయనూ కోరడంతో శుక్రవారం పర్ఫెక్ట్ మొబైల్ పాయింట్ ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు ఫర్ఫెక్ట్ మొబైల్ యజమాని సోహెల్ ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం అఖిల్ టైలర్స్‌ను ప్రారంభించి అఖిల్ ను అభినందించి సన్మానించారు. ఈ రోజుల్లో యువత చెడుదారిన పడుతున్న రోజులో కష్టపడి నేర్చుకున్న పని పట్ల ఇష్టపూర్వకంగా వీరు సొంత కాళ్లపై నిలబడి ఇంకో పది మందికి దారి చూపే విధంగా ఉందని వీరి పట్ల ప్రశంసల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చోటేమియా, కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ ఆనంద్, సీనియర్ నాయకులు నజీర్ ఆకుల పోశెట్టి, మాస్కల సాయిలు, కె రమేష్, అబ్రార్, దత్తు జలపల్లి దేవి సింగ్ మోహన్ నారాయణ పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం తెలంగాణ ప్రభ

# పంజాబీ అందం అవనీత్

సినీ, టీవీ తారలు తమ సెలవుల్లో హాట్‌హాట్ ఫొటో షూట్లతో ఫ్యాన్స్ గుండెల్లో హీట్ పెంచుతున్నారు. అద్భుతమైన బికినీ ఫొటోల నుండి విలాసవంతమైన విహారయాత్రల సుందర దృశ్యాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. బాలీవుడ్, సినీ, టీవీ పంజాబీ సుందరి అవనీత్ కౌర్ తన తాజా బీచ్ ఫొటోలతో సోషల్ మీడియా ద్వారా అభిమానులను అలరించింది. హిందీ సినిమా, టెలివిజన్ రంగంలో రాణిస్తున్న యువ తార అవనీత్ కౌర్. డ్యాన్స్ ఇండియా డ్యాన్స్, ఝలక్ దిక్లాజా లాంటి షోలో ఆకట్టుకొన్నారు. జలంధర్‌లోని సిక్కు కుటుంబానికి చెందిన అవినీత్ కౌర్ కెరీర్ కోసం ముంబైకి మకాం మార్చింది. మర్దానీ, చంద్ర నందిని, అల్లాదీన్, నామ్ తో సునా హోగా, టికు వెడ్స్ షేర్ లాంటి టెలివిజన్ సీరియళ్లు, సినిమాల్లో నటించి మెప్పించారు. అవనీత్ కౌర్ బాలీవుడ్‌లో మర్దానీ 2, లవ్ కీ అరెంజ్ మ్యారేజ్, లవ్ ఇన్ వియత్నాం లాంటి చిత్రాల్లో ఇటీవల కనిపించింది. అవనీత్ కౌర్ బార్డర్ కా తబ్బర్, బందీష్ బండిట్స్ లాంటి వెబ్ సిరీస్‌లో కూడా అవనీత్ కౌర్ నటించింది. నేహా కక్కర్, కరణ్ సింగ్ అరోరా, నిఖిల్ డిసౌజా లాంటి మ్యూజిక్ సెలబ్రిటీలతో కలిసి మ్యూజిక్ వీడియోలు చేసింది. తాజా ఫొటోషూట్‌లో అవనీత్ కౌర్ ఇలా శృంగారాన్ని ప్రదర్శిస్తూ కుర్రకారుకు పిచ్చెక్కించింది.

